nipuna
Every Wednesday Free Supplement
05.
29 జనవరి 2025
పేజీలు 8

## ప్రబోవో సుబియాంతో

భారత గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో హాజరయ్యారు. 1950 నుంచి భారత్ మిత్ర దేశాల నేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తుంది. 1952, 53, 66ల్లో విదేశీ అతిథులు లేకుండా రిపబ్లిక్ వేడుకలు నిర్వహించారు. 2007లో పుతిన్ (రష్యా), 2008లో నికోలస్ సర్కోజీ (ఫ్రాన్స్), 2015లో బరాక్ ఒబామా (అమెరికా), 2016లో ఫ్రాన్సోయిస్ హోలన్ (ఫ్రాన్స్), 2018లో ఆసియాన్ దేశాల అధినేతలు వచ్చారు. 2021, 2022లో కొవిడ్ వల్ల ముఖ్య అతిథులుగా ఎవరు రాలేదు. 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్‌సిసి, 2024లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ హాజరయ్యారు.

# విట్.. విద్యలో గ్రేట్ – కెరీర్‌కు బెస్ట్

## వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

**అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశపరీక్షలకు ప్రిపేర వుతున్న విద్యార్థులకు తెలిసిన పేరు వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ-విట్). దీన్ని1984లో ప్రారంభించారు. ఇది 180 మంది విద్యార్థులతో మొదలై సుమారు 67,000కు పైగా విద్యార్థులకు వివిధ కోర్సులు/ డిగ్రీలు అందజేసింది. NIRF ర్యాంకింగ్‌ను బట్టి దేశంలోని టాప్ కాలేజీగా పేరుపొందింది. యూనివర్సిటీ కేటగిరీలో 10వ ర్యాంకింగ్, ఇంజినీరింగ్ కాలేజీ ర్యాంకింగ్‌లో 11వ స్థానం. ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల మంది ఈ కాలేజీ ప్రవేశ పరీక్షకు రిజిస్టర్ చేసుకుంటున్నారు. తమిళ నాడులోని వెల్లూర్‌లో ప్రైమరీ క్యాంపస్, చెన్నైలో ఆఫ్ క్యాంపస్ ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ లో స్టేట్ యూనివర్సిటీ క్యాంపస్‌లు ఉన్నాయి. ఈ ఇన్‌స్టిట్యూట్ మారిషస్‌లో క్యాంపస్‌ని ప్రారంభించింది. దీంతో గ్లోబల్ క్యాంపస్‌గా ఎదుగుతుంది. విట్‌లో ఇంజినీరింగ్‌తో పాటు 3 సంవత్సరాల బ్యాచిలర్ ప్రోగ్రామ్, ఎంబీఏ, ఎంటెక్, లా వంటి కోర్సులు కూడా ఉన్నాయి. దీనిలో ఇంజినీరింగ్ పరీక్ష, ఇతర వివరాల గురించి నిపుణ పాఠకుల కోసం.**




### విట్ గురించి ..

- కాలేజీలో కాంపిటేటివ్ వాతావరణం ఉంటుంది. కోర్సులు, ప్రొఫెసర్లను కాలేజీ డిసైడ్ చేస్తుంది. కాక పోతే అకడమిక్స్‌లో బాగా ఉన్న విద్యార్థులు పూర్తిగా ఫ్లెక్సిబుల్ క్రెడిట్ సిస్టమ్‌కు అర్హులవుతారు. దీనివల్ల వారికి నచ్చిన కోర్స్, ఉన్న టైంలో, వారికి నచ్చిన ప్రొఫెసర్స్‌ను ఎంచుకోవచ్చు.
- స్టూడెంట్ క్లబ్‌లో పాల్గొని విద్యార్థులు వారి టెక్నికల్, మేనేజ్‌మెంట్, సోషల్ స్కిల్స్ పెంచుకోవచ్చు. ప్లేస్‌మెంట్స్‌తో పాటు రీసెర్చ్‌కు కూడా అవకాశాలుంటాయి. ప్రొఫెసర్లతో వారి గైడెన్స్‌లో రీసెర్చ్ చేయవచ్చు. పెద్ద లైబ్రరీ, ఈ–లైబ్రరీ ఉంది. క్యాంపస్‌లో డిసిప్లేన్, కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాలి.

**అనికేత్**
***Chennai Campus (2021-25)***
***CS (AI and robotics)***
***MS offer from New York University***

### పరీక్ష ప్యాటర్న్

- 2 గంటల 30 నిమిషాల పరీక్షలో 125 ప్రశ్నలుంటాయి. ఈ పరీక్ష ఒకేసారి నిర్వహిస్తారు. అంటే జేఈఈ మెయిన్స్ లాగా రెండు సార్లు నిర్వహించరు.
- ఇది ఆన్‌లైన్/ కంప్యూటర్ బేస్డ్ పరీక్ష.
- మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు. సరైన సమాధానానికి ఒక మార్కు. నెగెటివ్ మార్కింగ్ లేదు.
- మ్యాథ్స్/బయాలజీ– 40, ఫిజిక్స్– 35, కెమిస్ట్రీ– 35, ఆప్టిట్యూడ్– 10, ఇంగ్లిష్– 5 ప్రశ్నలు వస్తాయి. మొత్తం 125 ప్రశ్నలు ఉంటాయి.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్‌లో ఉంటుంది.
- పరీక్షలో క్వాలిఫై అయిన వారికి వచ్చిన ర్యాంకును బట్టి వివిధ క్యాంపస్‌లలో కౌన్సెలింగ్‌కు అర్హులవుతారు.
- మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, ఇంగ్లిష్ అండ్ ఆప్టిట్యూడ్ పరీక్ష రాసిన వారు బీటెక్ కోర్సులకు అర్హులు. అలాగే వీరికి కనీసం 60 శాతం మార్కులు అగ్రిగేట్ ఇంటర్‌లో మ్యాథమెటిక్స్/ బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలో ఉండాలి. బీటెక్ బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మాటిక్స్, బయో మెడికల్ ఇంజినీరింగ్, బయో ఇంజినీరింగ్, హెల్త్ ఇన్ఫర్మాటిక్స్, హెల్త్ సైన్సెస్ అండ్ టెక్నాలజీల్లో చదవాలనుకునేవారు. PCMB/ PCB విద్యార్థులు బయాలజీని పరీక్షలో రాయాలి. అలాగే PCB విద్యార్థులు మ్యాథమెటిక్స్ రాసినా పై కొన్ని కోర్సులకు మాత్రమే అర్హులు.
- క్యాంపస్‌లు అందులో ఉండే కోర్సుల గురించి ఇన్ఫర్మేషన్ బులిటెన్‌లో తెలుసుకోవచ్చు. (https://vit.ac.in/files/VITEEE/VITEEE_Prospectus.pdf). విద్యార్థుల అవగాహన కోసం మాక్ టెస్ట్‌ను కాలేజీ విడుదల చేస్తుంది.

### రిజిస్ట్రేషన్ విధానం

- దరఖాస్తుకు చివరితేదీ మార్చి 31.
- ఏప్రిల్ 21–27 మధ్య పరీక్ష నిర్వహించవచ్చు.
- ఏప్రిల్ 30న ఫలితాలు విడుదల చేస్తారు.
- మే లో కౌన్సెలింగ్ ఉంటుంది.
- మొదట పరీక్షకు దరఖాస్తు చేసి ఫీజు చెల్లించాలి. ఆ తర్వాత ఆన్‌లైన్ టెస్ట్ సెంటర్, స్లాట్ బుక్ చేసుకోవాలి. రిజల్ట్స్ విడుదలయ్యాక కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అప్పుడు ఇష్టమైన కోర్సులను సెలెక్ట్ చేసుకోవాలి. ఆఫర్ లెటర్ వచ్చిన తర్వాత డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు.
- పరీక్ష ఫీజు రూ. 1350.
- నేషనాలిటీ, ఏజ్ లిమిట్, క్వాలిఫయింగ్ పరీక్ష, బోర్డు గురించి ఎలిజిబిలిటీలో చెక్ చేసుకోవాలి.

## సిలబస్

### ఫిజిక్స్

- Mechanics and Properties of Matter, Electrostatics, Current Electricity & Magnetic Effects of Electric Current, Electromagnetic Induction and Alternating Current, Optics, Dual Nature of Radiation, Atomic & Nuclear Physics, Semiconductor Devices and their Applications

### కెమిస్ట్రీ

**Physical Chemistry:** Atomic Structure, Chemical Bonding, Thermodynamics, Chemical Equilibrium and Chemical Kinetics, Solutions, Electrochemistry

**Inorganic and Material Chemistry:** The s-block elements, The p-block elements, General characteristics of d-block elements, Lanthanides, Coordination Chemistry, Solid-State Chemistry, Surface Chemistry, Environmental Chemistry

**Organic Chemistry:** Basic Principles of Organic Chemistry, Properties and Chemistry of Functionalized Organic Compounds, Organic Nitrogen Compounds, Biomolecules and Polymers.

### మ్యాథమెటిక్స్



- Matrices and their Applications, Trigonometry and Complex Numbers, Analytical Geometry of two dimensions, Vector Algebra, Analytical Geometry of Three Dimensions, Differential Calculus, Integral Calculus and its Applications, Differential equations - formation, order and degree. Solution of first order, differential equations: Variables separable, Homogeneous, Linear equations and applications, Probability and Distributions, Discrete Mathematics

### ఆప్టిట్యూడ్

- Data Interpretation, Data Sufficiency, Syllogism, Number series, Coding and Decoding, Number Coding, Mixed Coding, Clocks, Calendars and Directions Mirror image of the clock, Angle based questions, Gain or loss per day, finding days/dates, finding odd days, Occurrence of same calendar year, Directions faced with respect to the starting point, Distance between two points.

### ఇంగ్లిష్

- Multiple Choice Questions to test the Comprehension of a short passage or line of poems, English grammar, and pronunciation.
- grammar and pronunciation items are chosen to suit the level of higher secondary or equivalent education.
- బయాలజీ, డిటెయిల్డ్ సిలబస్, టాపిక్స్‌తో సహా వెబ్‌సైట్ (https://viteee.vit.ac.in/)లో చూడవచ్చు.

### ట్యూషన్ ఫీజు




- ఎంచుకున్న కోర్స్, క్యాంపస్‌ను బట్టి ట్యూషన్ ఫీజు, హాస్టల్ అండ్ మెస్ ఫీజులో మార్పులు ఉండవచ్చు.
- కోర్సులను బట్టి ట్యూషన్ ఫీజు సంవత్సరానికి రూ. 1,76,000 నుంచి 1,98, 000 వరకు ఉంటుంది.
- లక్ష లోపు ర్యాంకు సాధించినవారు అన్ని క్యాంపస్‌లలో కౌన్సెలింగ్‌కు అర్హులు. లక్ష దాటితే వెల్లూర్, చెన్నైలో అర్హత ఉండదు.

### స్కాలర్‌షిప్

- ర్యాంకులను బట్టి ఫీజులో వెసులుబాటు ఉంటుంది.
- 1 నుంచి 10 ర్యాంకులకు 100%, 11 నుంచి 50 ర్యాంకులకు 75%, 51 నుంచి 100 ర్యాంకులకు 50%, 101 నుంచి 500 ర్యాంకులకు 25% ఫీజు మినహాయింపు ఉంటుంది.
- కౌన్సెలింగ్ మేలో ఉంటుంది. సీటు వచ్చిన తర్వాత డెడ్‌లైన్‌లోపు ఫీజు చెల్లించాలి. ఒకవేళ రీఫండ్ కావాలంటే అది యూజీసీ మార్గదర్శకాలను బట్టి ఉంటుంది.
- హాస్టల్లో ఏసీ, నాన్ ఏసీ, సింగిల్, షేరింగ్ రూంలు ఉంటాయి. హాస్టల్ ఫీజు ఎంచుకున్న రూంను బట్టి ఉంటుంది. హాస్టల్‌కు సంబంధించిన వివరాల కోసం లింక్ https://vit.ac.in/campuslife/hostelsను చూడండి.

### కెరీర్

- స్టూడెంట్ కెరీర్ డెవలప్‌మెంట్ కోసం ఎన్నో అవకాశాలను విట్ అందిస్తుంది. కెరీర్, హయ్యర్ ఎడ్యుకేషన్ గైడెన్స్, కౌన్సెలింగ్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్ లెక్చర్స్, మాక్ ఇంటర్వ్యూలు వంటివి ఎన్నో నిర్వహిస్తుంది.
- కన్సల్టింగ్ కంపెనీలు, డేటా అనలిటిక్స్ కంపెనీలు కోర్ కంపెనీలు, ఆటోమొబైల్ కంపెనీలు, మేనేజ్‌మెంట్ కంపెనీలు ఇలా 850కు పైగా ఎన్నో కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్, ఇంటర్న్‌షిప్ కోసం కాలేజీకి వస్తాయి.
- 2024 క్యాంపస్ ప్లేస్‌మెంట్ హయ్యెస్ట్ శాలరీ ప్యాకేజీ రూ. 88 లక్షలు, యావరేజ్ ప్యాకేజీ రూ. 9.9 లక్షలు ఉంది.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in

